ప్రజాజ్యోతి
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
శనివారం 31, జనవరి 2026
www.prajajyothinews.com
పేజీలు :10

విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్న

# డిప్యూటీ సీఎం భట్టి, మంత్రి పొన్నం ప్రభాకర్

మొగిలిగిద్ద కస్తూరిబా పాఠశాలను పరిశీలించిన డిప్యూటీ సీఎం భట్టి, మంత్రి విద్యార్థినీలతో కలిసి భోజనం, వసతి సౌకర్యాలపై ఆరా



వివరాలు 10లో..

# ముగిసిన నామినేషన్ల పర్వం



- చివరి రోజు 71 నామినేషన్లు
- కాంగ్రెస్ 27 బిజెపి 16 బిఆర్ఎస్ 25 టిఆర్పి 1 సిపిఐ 1 స్వతంతులు 1
- నామినేషన్ కేంద్రాల పరిశీలనలో జిల్లా కలెక్టర్, డీసీపీ



చేవెళ్ల, జనవరి 29 (ప్రజా జ్యోతి): నామినేషన్ల ఆఖరి రోజు శుక్రవారం చేవెళ్లలో అభ్యర్థులు భారీగా నామినేషన్లు పోటాపోటీగా వేశారు.చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలో మొత్తం 71 నామినేషన్లు దాఖలయ్యాయని తెలిపారు. ఇందులో కాంగ్రెస్ పార్టీ నుంచి 27, బీఆర్ఎస్ నుంచి 25, బీజేపీ నుంచి 16, పీఆర్పీ నుంచి 1, సీపీఐ నుంచి 1, ఇండిపెండెంట్ నుంచి 1 నామినేషన్లు వచ్చాయని చేవెళ్ల మున్సిపల్ కమిషనర్ వెంకటేశం తెలిపారు. మొదటి రోజు 10, రెండో రోజు 52, మూడో రోజు 71 నామినేషన్లు వచ్చినట్లు తెలిపారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో చేవెళ్ల, మొయినాబాద్ మున్సిపాలిటీల నామినేషన్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ సీ. నారాయణరెడ్డి, డీసీపీ యోగేష్ గౌతమ్, నోడల్ అధికారి బీ. రంగారావు పరిశీలించారు. చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని ఫరా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌ను కలెక్టర్ సందర్శించి భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. అంతకు ముందు నామినేషన్ కేంద్రంలో అభ్యర్థుల నామినేషన్ స్వీకరణ, పరిశీలన విధానాలను పరిశీలించారు. కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ.. జిల్లాలోని ఆరు మున్సిపాలిటీలలో నామినేషన్ ప్రక్రియ సజావుగా ముగిసిందన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు అన్ని మున్సిపాలిటీలలో ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు పూర్తయ్యాయని తెలిపారు. స్క్రూటినీ ప్రక్రియను సజావుగా నిర్వహించే ందుకు అన్ని చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు. ఈ నెల 11 న జరగనున్న మున్సిపల్ ఎన్నికలకు అవసరమైన సిబ్బందిని పూర్తిగా సమకూర్చుకున్నామని, ఫిబ్రవరి 3 న

9లో..

కేంద్రం నిధులతో అభివృద్ధి...

## రాష్ట్రం గొప్పలు!

- చేవెళ్ల మున్సిపాలిటీలో బీజేపీ జెండా ఖాయం
- చేవెళ్ల ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డి

వివరాలు 6లో..





ముఖ్యమంత్రి సహాయనిధి

## పేదలకు వరం

- రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్
- శంషాబాద్ మండలం లోని 13 మందికి సిఎం సహాయనిధి చెక్కు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

వివరాలు 4లో..

60 గజాల స్థలంలో...

## ఐదంతస్తుల అక్రమ నిర్మాణం

- ఈ నిర్మాణం అధికారులకు కనబడట్లేదా..? అధికారుల కనుసనల్లో జరుగుతుందా..?
- విజిలెన్స్ అధికారులు ఏం చేస్తున్నారు..?
- అక్రమ నిర్మాణాలకు అండగా టౌన్ ప్లానింగ్ అధికారులు వత్తాసు పలుకుతున్నారా..?
- ఒక్కో అదనపు అంతస్తుకు ఒక రేటు... ఇవ్వకపోతే కూల్చివేతలు
- అవినీతి సామ్రాజ్యంగా మారిన మూసాపేట్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారుల తీరు

వివరాలు 3లో..



# మేడారం సమ్మక్క - సారాలమ్మ జాతర లో "ప్రభాత భేరి

## -మానవ విలువలు చాటుతున్న మంత్రి జూపల్లి







**కుత్బుల్లాపూర్ జనవరి 30(ప్రజా జ్యోతి)** తెలంగాణ ప్రభుత్వం సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో వందలాది మంది కళాకారులు "ప్రభాత భేరి " మోగించారు, సమాజం లో ప్రభలుతున్న గంజాయి, డ్రగ్స్, మత్తు పదార్థాల పైన కళాకారుల సాంస్కృతిక కార్యక్రమాలు ప్రజల్ని చైతన్యం చేస్తున్నాయి, సాంస్కృతిక శాఖ మంత్రి వర్యులు జూపల్లి కృష్ణ రావు ఆదేశాల మేరకు మరియు సంస్కృతిక శాఖ డైరెక్టర్ ఏనుగు నర్సింహా రెడ్డి సలాహ సూచనలతో సాంస్కృతిక కార్యక్రమాలతో అలరిస్తూ సామజిక చైతన్యం చేయాలనే లక్ష్యం తో కళాకారుల కార్యక్రమాలు సాగుతున్నాయి. ఆసియా ఖండం లోనే అతిపెద్ద జాతర అయిన తెలంగాణ సమ్మక్క సారక్క జాతరకు ప్రజలు పెద్ద ఎత్తున వస్తారు అని, జాతరలో వచ్చే ప్రజలని చైతన్యం చేయాలనీ నిత్య జీవితం లో ప్రజలు వివిధ రకాలుగా ఎదురుకుంటున్న సమస్యలు,ఆ సమస్యలకు గల కారణాలు కళ రూపాలతో వివరించడం వలన జాతరకు వచ్చిన ప్రజలు ఆసక్తిగా వింటున్నారు, గంజాయి భారిన పడుతూ ఎంతో మంది ప్రాణాలు కోల్పోవడం, డ్రగ్స్ మత్తులో మునిగి బంగారం లాంటి భవితను నాశనం చేస్కుంటున్నా యువత గురించి, అనవసర ఆడంబరాలకు పోయి అప్పుల పాలవ్వుతూ కుటుంబాలు ఛిద్రం అవుతున్న తీరును మానవ విలువలు నశించి పోయి మత్తులో వావి వరుసలు మరిచి, క్షనీకానందం కోసం అక్రమ సంబంధాలతో, మానభంగాలు మర్డర్ లు జరగడం పట్ల సమాజం లో ప్రభలుతున్న విష సంస్కృతి ని అరికట్టాలని కళాకారులు కండ్లకు కట్టినట్టు వివిధ కళారూపాల ద్వారా వివరిస్తూ చైతన్యం చేస్తున్నారు. ఒగ్గుకత, హారికత, పల్లె సుద్దులు, నాటికలు, కోలాటం, డప్పు నృత్యాలు, ఒగ్గ డోలు నృత్యాలు,మరియు గాయకుల పాటలతో అనేక సమాజిక చైతన్య గేయాలు మొదలగు కళారుపాలతో కళా జాతర జరుగుతున్న తీరును మేడారం లో సమాజాన్ని చైతన్యం చేసే ప్రక్రియను చూసి ప్రజలు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు. సమ్మక్క– సారక్క జాతర లో కళా రూపాల జాతర సాగుతుందని పలువురు విద్యావంతులు అభినందించడం, ప్రజా ప్రభుత్వం లో ప్రజల్ని చైతన్యం చేసే ప్రభాత భేరి ఇలాంటివి మరెన్నో జరగాలని సూచించడం మంచి పరిణామం అని ప్రభాత భేరి ఇంచార్జ్ దరువు అంజన్న, మరియు సలహామండలి సభ్యులు డా. దరువు ఎల్లన్న లు తెలియజేశారు.

# మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు




**కుత్బుల్లాపూర్ జనవరి 30(ప్రజా జ్యోతి)** మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని జీడిమెట్ల విలేజ్ లో పరిధిలోని మహాత్మా గాంధీ విగ్రహానికి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్ రెడ్డి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి మహాత్మా గాంధీ చూపిన అహింసా మార్గం, సత్యం, త్యాగ భావనలు నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు. గాంధీజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ తమ జీవితాల్లో అమలు చేయాలని పిలుపునిచ్చారు. సమాజంలో శాంతి, సమానత్వం, సౌభ్రాతృత్వం నెలకొల్పేందుకు కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. గాంధీజీ కలలుగన్న స్వతంత్ర భారతాన్ని నిజం చేయడమే మనందరి బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యకర్మంలో డీసీసీ ఉపాధ్యక్షులు ధమ్మని శ్రవణ్, డాఎం . ఆ.బి.జె.జేమ్స్, డివిజన్ అధ్యక్షులు బేకు శ్రీనివాస్, ఎస్.పండరి రావు, సామన్నగారి శ్రీధర్ రెడ్డి, బి.శివకుమార్, ఎం.డి .లాయక్, ఎం.డి.జాకీర్, సంతోష్ ముదిరాజ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులూ బాలప్ప , రంగన్న, సిద్ధనోల సంజీవ రెడ్డి, మైసిగారి శ్రీనివాస్, ప్రవీణ్ , ఆకుల హరికిరణ్, డి.నాగిరెడ్డి, కరణ్, చందు, రాజు చారి, గఫ్ఫార్, ఖలీమ్ , పెంటయ్య ముదిరాజ్, అనిల్, జి.అంజనేయులు, సంతోష్ చారి, పిట్ల ప్రవీణ్ కుమార్, బి.ఆర్.లక్ష్మణ్, ఆనంద్ కుమార్, బి.దశరథ్, సత్యనారాయణ, సంతోష్ కుమార్లక్ష్మి, నాగలక్ష్మి, రేవతి పాల్గొన్నారు .

# ఉద్యోగ భద్రత లేని 4 లేబర్ కోడ్ ల ను రద్దు చేయాలి

## -సీఐటీయూ మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్

**కూకట్ పల్లి, జనవరి 30 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గంలోని బాలానగర్ పారిశ్రామిక ప్రాంతంలో సిఐటియు నాయకులు సమ్మె నోటీసులు కంపెనీలలో శుక్రవారం అందించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మేడ్చల్ మల్కాగిరి జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్ పాల్గొని ఆయన మాట్లాడుతూ బీజేపీ కేంద్ర ప్రభుత్వం కార్మికులను కట్టు బానిసలుగా చేసి, కార్మికుల నట్టేటముంచేసే నాలుగు లేబర్ కోర్టులను తీసుకువస్తుందని, వీటిని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ భద్రత లేదు, పర్మినెంట్ ఉద్యోగం ఊసే లేదు, యూనియన్ పెట్టుకునే హక్కు లేకుండా కార్మికులను మోసం చేస్తూ యాజమాన్యాలకు కార్మికుల శ్రమను దోచుకునే విధంగా నాలుగు నల్ల చట్ట లేబర్ కోడ్ లను ను కార్మిక వర్గం అంతా వ్యతిరేకించాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఫిబ్రవరి 12 తేదీన జరగబోయే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేద్దామని పిలుపునిచ్చారు. స్కీం వర్కర్లకి ఫిక్స్ వేతనం రూ. 18000 ఇవ్వాలని, వారిని ప్రభుత్వ ఉద్యోగులలా గుర్తించాలని డిమాండ్ చేశారు. 29 కార్మిక చట్టాలను రద్దు చేస్తూ నాలుగు లేబర్ కూడా తీసుకువస్తున్నారు. ఎన్నో ఏండ్లుగా స్వాతంత్రం రాక ముందు నుంచే కార్మికులకు చట్టాలు ఉన్నాయి. అలాంటి చట్టాలను రద్దు చేస్తూ కార్మికులను బానిసలుగా చేసే ప్రయత్నం బిజెపి కేంద్ర ప్రభుత్వం చూస్తుందని ఇలాంటి విధానాలకు వ్యతిరేకంగా దేశంలోనే కార్మికులు, వ్యవసాయ కూలీలు, రైతులు కలిసి సమ్మె చేస్తున్నాం. ఈ సమ్మెలో ప్రధానంగా నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చెయ్యాలని, విద్యుత్ సవరణ చట్టం 2025, విత్తనాల సవరణ చట్టం, ఉపాధి హామీ పథకాన్ని తీసుకువచ్చే విధంగా కేంద్ర ప్రభుత్వం 60%, రాష్ట్ర ప్రభుత్వం 40% ఇవ్వాలని చట్టం మార్పు చేస్తూ విబీ జీ రాం అని చట్టం చేశాడు. గతం లో 90%, రాష్ట్ర ప్రభుత్వం 10% ఇచ్చేలా ఉండే అదే కష్ట తరం తో ఉపాధి హామీ పథకం నడుస్తుంటే, దాని నీరుగారిచే విధంగా కేంద్ర బీజేపీ మార్పు చేశారు. ఇది ముమ్మాటికీ ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా దేశంలో కార్పొరేట్ శక్తులకు, యాజమాన్యాలకు అనుకూలమైన చట్టాలు చేస్తున్నాడు. కేంద్ర బీజేపీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాల్సిన సమయం ఆసన్నమైందని కార్మికులు, ప్రజలు ఈ సమ్మె ను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు బి.రాములు పాల్గొన్నారు.



# క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దారుఢ్యాన్ని పెంపొందింపజేస్తుంది

## తెలంగాణ రాష్ట్ర ఎన్ఎస్ యుఐ ప్రధాన కార్యదర్శి గొల్ల జాన్



**కూకట్ పల్లి, జనవరి 30 (ప్రజా జ్యోతి) :** క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దారుఢ్యాన్ని పెంపొందింపజేస్తుందని తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ ప్రధాన కార్యదర్శి గొల్ల జాన్ అన్నారు. ఈనెల 27, 28 తేదీలలో నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి ఇందిరా గాంధీ ఎన్ ఎస్ యు ఐ స్పోర్ట్స్ మీట్లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలు బడ్జెట్ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. వ్యాక్సన్ ఇంటర్నేషనల్ స్కూల్ గ్రౌండ్ లో నిర్వహించిన పోటీలలో క్రికెట్ విన్నర్ గా బచ్ పన్ స్కూల్ చింతల్, రన్నర్ గా గౌతమి టెక్నో స్కూల్ ఐడిపిఎల్, కబడ్డీలో బాలురు విన్నర్ గా నార్త్ సిటీ హై స్కూల్ సూరారం, రన్నర్ లిటిల్ ఛాన్స్ స్కూల్ అయోధ్య నగర్, కబడ్డీ బాలికలు విజేతలు సీఎంఆర్ ఇంటర్నేషనల్ స్కూల్ సూరారం, లిటిల్ ఛాన్స్ స్కూల్ అయోధ్య నగర్, కొక్కో బాలురు, విన్నర్స్ సిరి ఫ్యూచర్ స్కూల్ సూరారం, రన్నర్స్ నార్త్ సిటీ హై స్కూల్ సూరారం, కొక్కో బాలికలు, విన్నర్స్ సీఎంఆర్ ఇంటర్నేషనల్ స్కూల్ సూరారం, రన్నర్స్ త్రివేణి టాలెంట్ స్కూల్ చింతల్, ప్రతి సంవత్సరం ఎన్ఎస్యుఐ ఆధ్వర్యంలో క్రీడాలు నిర్వహిస్తున్న గొల్ల జాను కళాశాల, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మేధావులు పలు రాజకీయ నాయకులు అభినందించారు.

# స్వయం ఉపాధితో ఎదగాలి... పాపిరెడ్డి నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి



**కూకట్ పల్లి, జనవరి 30 (ప్రజా జ్యోతి) :** ప్రతి ఒక్కరు స్వయం ఉపదితో ఎదగాలని కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి, సీనియర్ నేత భాస్కర్ రెడ్డి లు తెలిపారు. పాపరాయుడు నగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన అమృతం కిచెన్స్ ను వారు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించి నిర్వాహకులు సతీష్ కుమార్ రెడ్డి, కిరణ్మయి లకు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో చంద్రశేఖర్ రెడ్డి, చంద్రయ్య, శ్రీకాంత్ రెడ్డి, కనక రెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ అభ్యర్థుల నామినేషన్ దాఖలు



**మేడ్చల్, జనవరి 30 (ప్రజాజ్యోతి):** ఎల్లంపేట మున్సిపాలిటీలో టిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులు తమ నామినేషన్ దాఖలు చేశారు. 11వ వార్డు గోశిక అఖిలా సాయి, 12వ వార్డు దుడ్డు కల్పనా మాణిక్యరావు, 13వ వార్డు నుండి వీర్లపల్లి రాజమల్లారెడ్డి, భాగ్యరెడ్డి, ప్రణయ్ రెడ్డి, 14వ వార్డు నుండి గౌస్ ఖాన్, దాహుద్ ఖాన్, 23వ వార్డు నుండి వీర్లపల్లి భాగ్యరెడ్డి, జింకల నరేష్ లు శుక్రవారం నామినేషన్ పత్రాలను డబుల్ పూర్ లోని భరత్ బైబిల్ కాలేజీలో ఏర్పాటు చేసినటువంటి నామినేషన్ కేంద్రంలో రిటర్నింగ్ అధికారులకు నామినేషన్ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వార్డుల అభివృద్ధికి కృషి చేస్తూ, నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటామని అన్నారు. ప్రజలకు విస్తృత సేవలు చేసేందుకు బిఆర్ఎస్ పార్టీ తరఫున కౌన్సిలర్లుగా పోటీ చేస్తున్న తమను ప్రజలు గెలిపించాలని కోరారు.



# ప్రజలకు విస్తృత సేవలు అందిస్తా


**-కాంగ్రెస్ పార్టీ 23 వ వార్డు అభ్యర్థి ఎండి ఆరిఫ్**





**మేడ్చల్, జనవరి 30 (ప్రజాజ్యోతి):** 20 ఎండ్లుగా కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలను గుర్తించి ఎల్లంపేట మున్సిపాలిటీ 23 వ వార్డు డబిల్పూర్ కౌన్సిలర్ అభ్యర్థిగా పార్టీ తనను ఎన్నికల బరిలో నిలిపిందని కౌన్సిలర్ అభ్యర్థి ఎండి ఆరిఫ్ అన్నారు. నేడు 23వ వార్డు డబిల్పూర్ లో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో భారీ నామినేషన్ ర్యాలీ నిర్వహించి భారత్ బైబిల్ కాలేజీలో రిటర్నింగ్ అధికారులకు నామినేషన్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎండీ ఆరిఫ్ మాట్లాడుతూ.. తన తండ్రి పేరిట ఏర్పాటుచేసిన ట్రస్టు ద్వారా ప్రజలకు సేవా కార్యక్రమాలను చేస్తున్నట్లు చెప్పారు. తనను కౌన్సిలర్ గా గెలిపిస్తే ప్రజల అవసరాలు వార్డు అభివృద్ధి, ప్రజల అవసరాలు, ప్రజాసేవకై మరింత విస్తృతంగా పనిచేస్తానని చెప్పారు. కరోనా సమయంలోను ప్రజలకు నిత్యావసర సరుకులతో పాటు అన్ని విధాల సహాయంగా ఉండటం జరిగిందని అన్నారు. నామినేషన్ ర్యాలీలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమ్మక్క సారలమ్మలను దర్శించుకున్న పాత్రికేయులు



**కూకట్ పల్లి, జనవరి 30 (ప్రజా జ్యోతి):** శేరిలింగంపల్లి నియోజక వర్గం, కూకట్ పల్లి డివిజన్ పరిధిలోని పాపిరెడ్డి నగర్ లో వెలసిన సమ్మక్క సారలమ్మ ను సీనియర్ పాత్రికేయులు, పంతం వెంకటేశ్వర్లు, కుల్ల రాజు, శ్రీనివాస్ రెడ్డి లు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అధ్యక్షుడు రమేష్ యాదవ్, కమిటీ సభ్యులు పాత్రికేయులకు శాలువాతో సన్మానించి ఘన సత్కారం చేశారు. ఈ సందర్భంగా పాత్రికేయులు మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు బాగుండాలని సమ్మక్క, సారలమ్మలను కోరుకున్నారు. కాకతీయుల వంటి రాజులతో కొట్లాడిన వనదేవతలు సమ్మక్క, సారలమ్మలు అని కొనియాడారు. వారి జాతి కోసం నిలబడి కొట్లాడిన వీరవనితలు అని అన్నారు. గోవింద రాజు, పడిగిద్ద రాజుల వంశంలో గొప్ప సైనికులు గా పనిచేసేవారని అన్నారు. ఈ కార్యక్రమంలో సమ్మక్క, సారలమ్మ ఆలయ సభ్యులు అక్కిరెడ్డి, బీజేవైఎం నాయకులు సాయికుమార్, దేవాలయ కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మానసిక వికలాంగుల అనాధాశ్రమంలో సేవా కార్యక్రమం

**-బాకారం కొంతం నాగేశ్వర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా 150 మందికి అన్నదానం**







**మొయినాబాద్ :జనవరి 30(ప్రజా జ్యోతి)** కొంతం నాగేశ్వర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా మానసిక వికలాంగుల అనాధాశ్రమంలో మానవతా సేవా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అనాధాశ్రమంలో నివసిస్తున్న సుమారు 150 మంది మానసిక వికలాంగులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమం ఎంతో ఆత్మీయంగా, సేవాభావంతో జరిగింది. పుట్టినరోజు వేడుకలను ఆర్భాటాలకు దూరంగా, సమాజానికి ఉపయోగపడే విధంగా నిర్వహించాలనే ఉద్దేశంతో నాగేశ్వర్ రెడ్డి ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అనాధాశ్రమానికి చేరుకున్న ఆయన ముందుగా అక్కడి నిర్వాహకులను, ఆశ్రమంలో ఉన్న వారిని కలుసుకుని వారి సమస్యలు, అవసరాలను తెలుసుకున్నారు. అనంతరం అందరికీ భోజనం వడ్డించి, వారి ముఖాల్లో చిరునవ్వులు తీసుకొచ్చారు. ఈ సందర్భంగా కొంతం నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, సమాజంలో మానసిక వికలాంగులు ఎదుర్కొం టున్న సమస్యలను ప్రతి ఒక్కరూ గుర్తించి, వారికి సాధ్యమైనం త సహాయం చేయాలని పిలుపునిచ్చారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మనందరిలో మానవ త్వాన్ని పెంపొం దిస్తాయని, అవసర ంలో ఉన్న వారికి చేయూతనివ్వడం గొప్ప సంతృప్తినిస్తుందని ఆయన పేర్కొన్నారు. అనాధాశ్రమ నిర్వాహ కులు మాట్లాడుతూ, నాగేశ్వర్ రెడ్డి వంటి వ్యక్తులు ముందుకు వచ్చి సహాయం చేయడం వల్ల ఆశ్రమానికి ఎంతో ప్రోత్సాహం లభిస్తోందని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు ఇతరులకు కూడా ఆదర్శంగా నిలుసా యని వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో స్థానికులు, స్నేహితు లు, సేవాభావం కలిగిన పలువురు పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. మానవతా విలువలను చాటే ఈ సేవా కార్యక్రమం అందరి మనసులను హత్తుకుంది.

## 60 గజాల స్థలంలో...

# ఐదంతస్తుల అక్రమ నిర్మాణం

- ఈ నిర్మాణం అధికారులకు కనబడట్లేదా..? అధికారుల కనుసనల్లో జరుగుతుందా..?
- విజిలెన్స్ అధికారులు ఏం చేస్తున్నారు..?
- అక్రమ నిర్మాణాలకు అండగా టౌన్ ప్లానింగ్ అధికారులు వత్తాసు పలుకుతున్నారా..?
- ఒక్కో అదనపు అంతస్తుకు ఒక రేటు... ఇవ్వకపోతే కూల్చివేతలు
- అవినీతి సామ్రాజ్యంగా మారిన మూసాపేట్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారుల తీరు



**కూకట్ పల్లి, జనవరి 30 (ప్రజా జ్యోతి) :** మూసాపేట్ సర్కిల్ పరిధిలో అడ్డగోలుగా అక్రమ నిర్మాణాలు వెలుస్తున్న అధికారులు మాత్రం మౌనం పాటిస్తున్నారు. 60 గజాల స్థలంలో ఏకంగా ఐదంతస్తుల నిర్మాణం నిర్మిస్తున్నారంటే అది అధికారుల వైఫల్యమా..? లేదా నిర్మాణదారుడు వద్ద నుండి అమ్యమ్యాలు తీసుకొని అక్రమ నిర్మాణదారులకు వత్తాసు పలుకుతున్నారా...? అధికారులు అవినీతికి పాల్పడితే వారిపై ఓ కన్నేసి వారి ఆట కట్టించాల్సిన విజిలెన్స్ అధికారులు అవినీతి సిబ్బందితో జతకట్టారేమో అని అంటున్నారు. అధికారులు మారిన, సిబ్బంది మారిన, టౌన్ ప్లానింగ్ విభాగంలో మాత్రం అక్రమ దందాపర్వం మూడు పువ్వులు ఆరు కాయలు అన్న చందంగా కొనసాగుతుంది. అదను ఉన్నప్పుడే దొరికినంత దోచుకో దోచుకుంది దాచుకో అన్నట్టుగా ఒక్కో అదనపు ఫ్లోర్ కు ఒక్కో రేటు నిర్ణయించి అక్రమ నిర్మాణాలకు అండగా ఉంటున్న అధికారులు చూసి చూడనట్టుగా వదిలేస్తున్నారు. విజిలెన్స్ అధికారులు సైతం అవినీతికి పాల్పడుతున్న వారిపై నిఘా ఉంచి చర్యలు తీసుకోలేకపోతున్నారని స్థానిక ప్రజలు చర్చించుకుంటున్నారు.

### నోటీసులు ఇచ్చి బేరసారాలు

మూసాపేట్ సర్కిల్ పరిధిలోగల హౌసింగ్ బోర్డ్ టెంపుల్ బస్ స్టాప్ ఎదురుగా గల ఈడబ్ల్యూఎస్ ఫ్లాట్ నెంబర్ 940 లో 60 గజాలలో జిహెచ్ఎంసి అనుమతులు లేకుండా ఏకంగా ఐదంతస్తుల ఆకాశాన్నంటే నిర్మాణాన్ని చేపడుతున్నారు. ఈ అక్రమ నిర్మాణానికి టౌన్ ప్లానింగ్ అధికారులే వత్తాసు పలుకుతున్నారని స్థానిక ప్రజలు గుసగుసలాడుతున్నారు. సదరు నిర్మాణదారులకు ఒక నోటీసు ఇచ్చి తదనంతరం టౌన్ ప్లానింగ్ సిబ్బంది బెరసారాలు చేస్తున్నారని స్థానికులు చర్చించుకుంటున్నారు. అలా వచ్చిన ముడుపులలో తిలాపాపం తలా కొంచెం అన్నట్టుగా అధికారులకు అందుతుందని వినికిడి. అక్రమ నిర్మాణదారులకు టౌన్ ప్లానింగ్ అధికారులు ఒక్కో ఫ్లోర్ కు ఒక్కో రేటు తీసుకుంటున్నారని స్థానికులు గుసగుసలాడుకుంటున్నారు. ఇప్పటికైనా జిహెచ్ఎంసి అధికారులు ఈ అక్రమ నిర్మాణాలపై స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుకుంటున్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం

**-రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

**- శంషాబాద్ మండలం లోని 13 మందికి సిఎం సహాయ నిధి చెక్కు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**





**రాజేంద్రనగర్, జనవరి 30 (ప్రజా జ్యోతి)** ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం లాంటిదని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. అనారోగ్య కారణాలతో ఆసుపత్రిలో చికిత్స పొందిన రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని హమిదుల్లా నగర్ కు చెందిన గడ్డం మైపాల్ కు 33 వేలు, పాలమాకులకు చెందిన నరసింహకు 23 వేలు,శకుంతలకు 32 వేలు,కటుకూరు నారాయణకు 38 వేలు,రాందాస్ కు 13,500, చిన్న గోల్కొండకు చెందిన యాదయ్యకు 44 వేలు,మల్లేష్ కు 58 వేలు, బహదూర్గుడకు చెందిన కమ్మదనం సుమలతకు 60 వేలు,పిల్లోనిగూడకు చెందిన కుమార్ కు 33,500, పెద్ద షాపూర్ తాండకు చెందిన లక్ష్మణ్ కు 50 వేలు,మల్కారంకు చెందిన రాణికి 58 వేలు, మొత్తం 13 మందికి ముఖ్యమంత్రి సహాయనిధి కింద మంజూరైన 6 లక్షల రూపాయల చెక్కును ఆయా గ్రామాల సర్పంచులు, స్థానిక నాయకులతో కలిసి శుక్రవారం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ నివాసంలో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో కూడా ముఖ్యమంత్రి సహాయ నిధి ఉండేది కానీ అది ఏ ఒక్కరికి సరిగా అందేది కాదన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి ఒక్కరికి చేయూతనిచ్చే విధంగా ఆపదలో ఉన్న వారికి ఆదుకోవాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి సహాయనిధి గ్రామాలలో పేదవారికి కూడా అందజేయడం జరుగుతుందన్నారు. పోరాడి తెచ్చుకున్న తెలంగాణలో అన్ని వర్గాల ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రతి లబ్ధిదారునికి అందే విధంగా కృషి చేస్తున్నారన్నారు. ఇంకా ఎవరికైనా రాకుంటే విడతల వారీగా లబ్ధిదారులకు అందే విధంగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పాలమాకుల సర్పంచ్ కోటేశ్వర్ గౌడ్, షాపూర్ తాండ సర్పంచ్ రవి నాయక్, నాయకులు నీరటీ రాజు ముదిరాజ్, మహేందర్ ముదిరాజ్, శ్రీకాంత్ గౌడ్, సతీష్ యాదవ్, నరసింహ, నీళ్ల శ్రీధర్ గౌడ్, గూడెపు కుమార్, సారా జంగయ్య గౌడ్, జుర్కిరమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రేడియల్ రింగ్ రోడ్ ను రద్దు చేయాలి

**-రైతులు నష్టపోతుంటే రోడ్డు ఎలా వేస్తారు**

**-రేడియల్ రింగ్ రోడ్డు నిలిపివేయాలని**

**--కొత్వాల్ గూడ గ్రామ రైతులు**

**-రోడ్డు సర్వేకు వచ్చిన రెవెన్యూ అధికారులను అడ్డుకున్న కొత్వాల్ గూడ రైతులు**







**రాజేంద్రనగర్,జనవరి 30 (ప్రజా జ్యోతి)** రేడియల్ రింగ్ రోడ్ ను రద్దుచేలి కొత్వాల్ గూడ రైతులు అన్నారు. శంషాబాద్ ఔటర్ రింగ్ రోడ్ కొత్వాల్ గూడ నుండి కొడంగల్ వం-కు తలపెట్టిన రేడియల్ రింగ్ రోడ్డు పనులను నిలిపివేయాలని కోరుతూ శుక్రవారం రేడియల్ రింగ్ రోడ్డు కొరకు సర్వేకు వచ్చిన రెవెన్యూ, హెచ్ఎండిఏ అధికారులను కొత్వాల్ గూడ రైతులు గ్రామస్తులు అడ్డుకున్నారు. బలవంతంగా మీరు రోడ్డు సర్వే పనులు చేపడితే ఆత్మహత్య చేసుకుంటామని పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించారు. వెంటనే అక్కడున్న మిగతా రైతులు అడ్డుకున్నారు. చేసేదేమీ లేక సర్వే చేయడానికి వచ్చిన రెవిన్యూ అధికారులు, హెచ్ఎండి అధికారులు వెనుతిరిగి వెళ్లిపోయారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలోనే ఔటర్ రింగ్ రోడ్డు వచ్చి కొత్వాల్ గూడ గ్రామ ప్రజలు రైతులు తీవ్రంగా నష్టపోయారని అన్నారు. ఇప్పుడు మరోసారి రేడియల్ రింగ్ రోడ్ పేరుతో భూమిని తీసుకునే ప్రయత్నం చేస్తుందని సర్వే కూడా మొదలు పెట్టిందని అన్నారు. కొత్వాల్ గూడ లో ఉన్న రైతులకు ఎకరాల్లో భూమి ఎవరికి లేదని, కేవలం గుంటల్లో కొనే భూమి ఉందన్నారు. ఆ ఉన్న భూమి కాస్త పోతే వారికి బ్రతకడానికి కష్టం అన్నారు. రేడియాల్ రింగ్ రోడ్డు సర్వే మొదలైనప్పటి నుంచి అన్ని గ్రామాలలో కూడా ప్రజల నుండి, రైతుల నుండి తీవ్రంగా వ్యతిరేకత వస్తుందని ఎక్కడికక్కడ సర్వేను అడ్డుకోవడం కూడా జరుగుతుందన్నారు. దానిని దృష్టిలో ఉంచుకుని ఇప్పటికైనా రైతులను, ప్రజలను రేడియల్ రింగ్ రోడ్ భారీ నుండి కాపాడాలని అన్నారు. రేడియల్ రింగ్ రోడ్డు పనులను పూర్తిగా నిలిపివేయాలన్నారు. బలవంతంగా రోడ్డు సర్వే పనులు చేపడితే మా తడాఖా ఏంటో చూపిస్తామని రైతులు అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కొత్వాల్ గూడ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఖేలో ఇండియా క్రికెట్ లో సనత్ నగర్ టైగర్స్ ఘన విజయం

**-విజేతలకు బహుమతులు అందజేస్తున్న అమీర్ పేట కార్పొరేటర్ కేతినేని సరళ**





**బోయినపల్లి, జనవరి 30 (ప్రజాజ్యోతి):** ప్రధాన మంత్రి ఖేలో ఇండియా క్రికెట్ పోటీల్లో సనత్ నగర్ టైగర్స్ జట్టు అద్భుత ప్రదర్శనతో విజయం సాధించింది. శుక్రవారం జరిగిన మ్యాచ్ లో అంబర్ పేట వారియర్స్ జట్టుపై సనత్ నగర్ టైగర్స్ 7 వికెట్ల తేడాతో ఘన విజయం నమోదు చేసింది. ముందుగా బ్యాటింగ్ చేసిన అంబర్ పేట వారియర్స్ జట్టు నిర్ణీత 10 ఓవర్లలో 78 పరుగులు మాత్రమే చేయగలిగింది. అనంతరం లక్ష్యాన్ని చేధించేందుకు బరిలోకి దిగిన సనత్ నగర్ టైగర్స్ జట్టు 3 వికెట్ల నష్టానికి కేవలం 7.2 ఓవర్లలో 79 పరుగులు చేసి విజయం సాధించింది. ఈ సందర్భంగా నిర్వహించిన బహుమతి ప్రదాన కార్యక్రమానికి అమీర్ పేట కార్పొరేటర్ కేతినేని సరళ ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు ట్రోఫీలు, బహుమతులు అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, వృత్తిరీత్యా నిత్యం బిజీగా ఉండే జర్నలిస్టులు ఖేలో ఇండియా పోటీల్లో పాల్గొని అద్భుతమైన క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించడం అభినందనీయమన్నారుయువత చెడు మార్గాలకు వెళ్లకుండా క్రీడల పట్ల ఆసక్తి పెంచుకొని ఆరోగ్యవంతంగా ఉండేందుకే ఖేలో ఇండియా వంటి పోటీలు దోహదపడతాయని ఆమె తెలిపారు. నిత్య క్రీడా సాధన వల్ల శరీర దారుఢ్యం పెరిగి వ్యక్తిగతంగా, దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. ఈ మ్యాచ్ లో అద్భుత ప్రదర్శన కనబరిచిన కిరణ్ కు మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ బహుమతిని అందజేసి ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి జర్నలిస్టులు పాల్గొన్నారు.

# మేడారం మహా జాతరలో సమ్మక్క--సారలమ్మ గద్దెల వద్ద కుటుంబ సమేతంగా దర్శనం



**బోయినపల్లి, జనవరి 30 (ప్రజాజ్యోతి):** శ్రీ సమ్మక్క--సారలమ్మ మేడారం మహా జాతర సందర్భంగా కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ శుక్రవారం ఉదయం కుటుంబ సమేతంగా అమ్మవార్లను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా సమ్మక్క, సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజు గద్దెల వద్ద ఎమ్మెల్యే శ్రీగణేష్ కుటుంబ సభ్యులతో కలిసి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గిరిజన సంప్రదాయాలకు అనుగుణంగా పూజారులు నిర్వహించిన పూజా కార్యక్రమాలలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని అమ్మవార్లను ప్రార్థించారు. మేడారం మహా జాతరలో అమ్మవార్ల దర్శనం కలగడం ఎంతో అదృష్టమని ఎమ్మెల్యే తెలిపారు.



# గీతా జయంతోత్సవ మహా మహాయజ్ఞం కార్యక్రమం లో పాల్గొన్న తుక్కుగూడ మున్సిపల్ మాజీ చైర్మన్ కాంటేకార్ మధుమోహన్

**మహేశ్వరం, జనవరి 30,(ప్రజా జ్యోతి)** తుక్కుగూడ జిహెచ్ఎంసి శంషాబాద్ జోన్ పరిధిలో రావిరాలలో శ్రీ వెంకటేశ్వర గాయత్రి యోగాశ్రమంలో గీతా జయంతోత్సవ మహా మహాయజ్ఞం 30 నుండి 01 ఫిబ్రవరి వరకు ఎస్ ఆర్ యోగానంద తీర్థ గురుదేవుల ఆశీస్సులతో మల్లప్ప నేతృత్వంలో నిమ్మ దామోదర్ రెడ్డి నిర్వహించిన యజ్ఞంలో తుక్కుగూడ మున్సిపల్ మాజీ చైర్మన్ కాంటేకార్ మధుమోహన్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలోరావిరాల గ్రామస్తులు వివిధ పట్టణాల నుంచి వచ్చిన భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## వైభవంగా ప్రారంభమైన వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

### బ్రహ్మోత్సవ వేడుకల్లో భక్తిశ్రద్ధలతో పాల్గొన్న భక్తులు





**బోయినపల్లి, జనవరి 30 (ప్రజాజ్యోతి):** పేదల తిరుపతిగా పేరొందిన బోయినపల్లి న్యూ సిటీ కాలనీలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు శుక్రవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా మొదటి రోజు శ్రీ వెంకటేశ్వర స్వామి ఉత్సవ మూర్తులకు ప్రత్యేక అలంకరణ చేసి రక్షా బంధనము, అంకురార్పణ పూజలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి పాలు, పెరుగు, నెయ్యి, పసుపు, చందనం, సుగంధ ద్రవ్యాలతో విశేష అభిషేకం నిర్వహించారు. అనంతరం అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడైన శ్రీనివాసుడు ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ అర్చకులు బ్రహ్మోత్సవాల ప్రత్యేక అర్చకులు రంగనాథ చార్యులు, శ్రీకాంతాచార్యుల సమక్షంలో ఆలయ కమిటీ సభ్యులు స్వామివారికి మంగళ నీరాజనాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో నారాయణ, యాదయ్య, సుమంత్ రెడ్డి, రాంమోహన్, అర్చకులు తిరుమల పవన్, దీపక్, శ్రీధర్‌తో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## జగదాంబ అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలి: బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్



**కుత్బుల్లాపూర్ జనవరి 30(ప్రజా జ్యోతి)** 129 – సూరారం డివిజన్ శివాలయ నగర్ లోని శ్రీశ్రీశ్రీ జగదాంబ దేవాలయం 19వ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాల కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... శ్రీశ్రీశ్రీ జగదాంబ (దుర్గాదేవి) అమ్మవారి కృపా కటాక్షాలు, సంపూర్ణ ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, పోలే శ్రీకాంత్, రుద్ర అశోక్, శ్రీ వెంకటేశ్వర దేవస్థాన మాజీ చైర్మన్ వేణు యాదవ్, సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, దొడ్ల ఆంజనేయులు, ఫిరోజ్, కోలా శ్రీకాంత్ ముదిరాజ్, మక్సూద్ అలీ, దేవాలయ కమిటీ అధ్యక్షులు గోపాల్ రాథోడ్, ప్రధాన కార్యదర్శి శంకర్ పవర్, సభ్యులు వి. లక్ష్మణ్ పవార్, ప్రసాద్ నాయక్, రాజేందర్, శ్రీనివాస్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సమతాకుంభ్ మహోత్సవాలు భక్తులకు ఆధ్యాత్మిక శాంతిని, ధర్మ మార్గాన్ని చూపించే మహోన్నత ఉత్సవాలు

### --త్రిదండి చిన్న జీయర్ స్వామి
### ముచ్చింతల్ లోని చిన్నజీయర్ స్వామి ఆశ్రమంలో సమతామూర్తి స్ఫూర్తి కేంద్రంలో సమతాకుంభ్--2026 మహోత్సవాలు









**రాజేంద్రనగర్, జనవరి 30 (ప్రజా జ్యోతి)** సమతాకుంభ్ మహోత్సవాలు భక్తులకు ఆధ్యాత్మిక శాంతిని,ధర్మ మార్గాన్ని చూపించే మహోన్నత ఉత్సవాలు అని త్రిదండి చిన్న జీయర్ స్వామి అన్నారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం ముచ్చింతల్‌శ్రీ రామనగరంలో ఉన్నసమతామూర్తి స్ఫూర్తి కేంద్రంలోసమతాకుంభ్--2026 మహోత్సవాలు ఆరుద్ర నక్షత్రం రోజున వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ ఉత్సవాలు చిత్తా నక్షత్రం వరకు భక్తిశ్రద్ధలతో కొనసాగనున్నట్లుశ్రీ శ్రీ శ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి తెలిపారు. ఈ సందర్భంగాశ్రీభగవద్ రామానుజాచార్య -- 108 దివ్యదేశాల 4వ బ్రహ్మోత్సవాలుఅత్యంత ఘనంగా నిర్వహించనున్నట్లు త్రిదండి చిన్న జీయర్ స్వామి పేర్కొన్నారు. ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం సాయంత్రం 6 గంటలకు అంకురారోపణ కార్యక్రమం నిర్వహించారు. శనివారంధ్వజారోహణం వైభవంగా జరగనుందని,అలాగే సంతానం లేని దంపతులకు గరుడ ప్రసాదం వితరణ చేయనున్నట్లు తెలిపారు. భక్తుల సమక్షంలో అగ్ని ప్రతిష్ఠ మరియు సూర్యప్రభావన సేవ ఘనంగా నిర్వహించనున్నట్లు చెప్పారు. సమతాకుంభ్ మహోత్సవాలు భక్తులకు ఆధ్యాత్మిక శాంతిని,ధర్మ మార్గాన్ని చూపించే మహోన్నత ఉత్సవాలు. ఈ కార్యక్రమంపై దేవనాథ జీయర్ స్వామి మాట్లాడుతూ జగత్ గురువు శ్రీ భగవద్ రామానుజాచార్యుల అభిషేక మహోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. త్రిదండి చిన్న జీయర్ స్వామి స్వీయ పర్యవేక్షణలో జగత్ గురువు శ్రీ భగవద్ రామానుజాచార్యుల అభిషేకం చేసుకోవడంమన తల్లిదండ్రుల ఆశీర్వాదం, మన పూర్వజన్మ సుకృతం అని దేవనాథ జీయర్ స్వామి అన్నారు. ఈ మహోత్సవాలకుతెలుగు రాష్ట్రాల నుంచి భారీ సంఖ్యలో భక్తులు తరలి వచ్చి పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సహకారంతో గ్రామాన్ని ఆదర్శంగా అభివృద్ధి చేస్తా

### - పాలమాకుల గ్రామ సర్పంచ్ కటుకూరి కోటేశ్వర్ గౌడ్
### - పాలమాకులకు హాస్పిటల్ భవనం, ఈఓ భవనాలు మంజూరు చేసినందుకు ఎమ్మెల్యేకు సన్మానించిన సర్పంచ్, పాలకవర్గం.



**రాజేంద్రనగర్, జనవరి 30 (ప్రజా జ్యోతి)** ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సహకారంతో గ్రామాన్ని ఆదర్శంగా అభివృద్ధి చేస్తా అని పాలమాకుల గ్రామ సర్పంచ్ కటుకూరి కోటేశ్వర్ గౌడ్ పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం పాలమాకుల గ్రామానికి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ గ్రామంలో నూతన హాస్పిటల్ భవనం, మరో మూడు ఈవో భవనాలను మంజూరు చేసినందుకు శుక్రవారం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ నివాసంలో ఆయనను కలిసి గ్రామపంచాయతీ పాలకవర్గంతో పాటు గ్రామ సర్పంచ్ కటుకూరి కోటేశ్వర్ గౌడ్ శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శంషాబాద్ మండలంలో పాలమాకుల గ్రామపంచాయతీ మేజర్ గ్రామపంచాయతీ అని గత పాలకులు గ్రామంలో అభివృద్ధిని పట్టించుకోలేదన్నారు. నూతనంగా గెలుపొందిన గ్రామపంచాయతీ పాలకవర్గం అందరూ గ్రామ అభివృద్ధి కొరకు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కలవడంతో గ్రామంలో అభివృద్ధి పనులను మంజూరు చేయడం జరిగిందన్నారు. దీనికి పాలమాకుల ప్రజలు రుణపడి ఉంటారని అన్నారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సహకారంతో గ్రామంలో మిగిలి ఉన్న అభివృద్ధి పనులు అన్నిటిని అంచలంచలకు అభివృద్ధి చేసి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా అభివృద్ధి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గూడపు కుమార్, వార్డు సభ్యులు బుతులు బేగం, బుద్ధం నీరజ, సారా రాకేష్, పోచన్నగారి సంధ్య, తుమ్మల సుమలత, గందె అజయ్ కుమార, బద్రిపల్లి ప్రవీణ్, మల్లెల నర్సింగ్ రావు, కుమ్మరి చంద్రశేఖర్, అర్చన, సుక్క ప్రేమ్ కుమార్, శంకర్, శివరాం, శంషాబాద్ మండలం కోషాదికారి ప్రభాకర్ యాదవ్, శంషాబాద్ మండలం మైనార్టీ అధ్యక్షుడు ఫక్రుద్దీన్, శంషాబాద్ మండల్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ఫ్యూచర్ సిటీకి భూసేకరణ విరమించి పట్టాలు ఇవ్వాలి

**సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి యాదయ్య**

**ఎమ్మార్వో ఆఫీస్ ముందు కౌలు రైతుల ఆందోళన, ధర్నా**

**భూ సేకరణ ప్రతిపాదనను ప్రభుత్వం విరమించుకోవాలి**

**ఫ్యూచర్ సిటీకి భూములు తీసుకోవద్దని నినాదాలు**

**దేవాలయానికి రైతులు దానం ఇచ్చినట్లు దొంగ పత్రాలు**



**యాచారం, జనవరి 30 (ప్రజాజ్యోతి):** ఫ్యూచర్ సిటీకి భూసేకరణ విరమించి ఏళ్ల తరబడిగా భూమిని నమ్ముకొని ఉన్న రైతులకు తక్షణమే పట్టా పాస్ పుస్తకాలు ఇవ్వాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి యాదయ్య డిమాండ్ చేశారు. సింగారం రెవిన్యూ పరిధిలో తాడిపర్తి, కుర్మిద్ద, నందివనపర్తి రక్షిత కౌలు రైతులకు 1400 ఎకరాల భూములు పట్టాలు చేయాలని, ఫ్యూచర్ సిటీ కోసం భూ సేకరణ ప్రతిపాదనను ప్రభుత్వం విరవించుకోవాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అంజయ్య అధ్యక్షతన శుక్రవారం తహసిల్దార్ కార్యాలయం ముందు రైతులు పెద్ద ఎత్తున ధర్నా, ఆందోళనకు దిగారు. అనంతరం తహసిల్దార్ కు మెమొరాండం అందజేశారు. ఈ సందర్భంగా యాదయ్య మాట్లాడారు. నాలుగు తరాలుగా ఓంకారేశ్వర దేవాలయం పేరుతో రైతుల్ని మోసం చేసి ప్రభుత్వం ఈ భూములను ఫ్యూచర్ సిటీకి కేటాయించాలన్న ప్రతిపాదన విరమించుకోవాలన్నారు. రైతులకు 37 (ఏ) టెనెంట్ సర్టిఫికేట్ ఇచ్చినప్పటికి 38 (ఈ) టెనెంట్ సర్టిఫికేట్ ఇవ్వలేదని పైపెచ్చు భూ యజమానులు రైతులపై కక్ష కట్టి భూములు రైతులకు దక్కకుండా 1952లో దేవాలయానికి దానం ఇచ్చినట్లుగా దొంగ పత్రాలు సృష్టించి మోసం చేశారని చెప్పారు. రైతులకు పట్టాలు చేయాలని అనేక ఉద్యమాలు, పోరాటాలు చేయడంతో అప్పటి ఆర్డిఓ అదేశాల మేరకు తహశీల్దార్ భూములు పరిశీలించి న్యాయం చేస్తామని హామీ ఇచ్చినప్పట్టికి ఇప్పటి వరకు రైతులకు పట్టాలు చేయకపోవడంతో రైతులకు అన్యాయం జరుగుతుందన్నారు. ప్రభుత్వం వెంటనే ఫ్యూచర్ సిటీకి భూసేకరణ ప్రతిపాదనలను విరమించుకోవాలని రైతులకు పట్టా పాస్ పుస్తకాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మండల కార్యదర్శి ఆలంపల్లి నరసింహ సర్పంచులు కృష్ణ, శ్రీవిద్య శ్రీ రాములు, రైతులు రాములు, చందు, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# సరస్వతి కూడా గ్రామానికి కె ఎల్ ఆర్ సహకారం మరువలేనిది

**- లేమూర్ సరస్వతి గూడా గ్రామాల అభివృద్ధి కోసం కోటి రూపాయలు కేటాయింపు**

**- సరస్వతి కూడా కు నిధులు కేటాయించడం పట్ల కెఎల్ఆర్ కు కృతజ్ఞతలు తెలిపిన**

**- మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కోరుప్రోలు రాణా ప్రతాప్ రెడ్డి**

**- మార్కెట్ కమిటీ డైరెక్టర్ కంబాల పల్లి విష్ణు వర్ధన్**



**మహేశ్వరం, జనవరి 30, (ప్రజా జ్యోతి)** సరస్వతి కూడా గ్రామానికి కె ఎల్ ఆర్ సహకారం మరువలేనిది అని మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కోరుప్రోలు రాణా ప్రతాప్ రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ కంబాల పల్లి విష్ణు వర్ధన్ అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే కిచెన్నగారి లక్ష్మారెడ్డి చొరవతో గ్రామల లేమూర్, సరస్వతి గూడా గ్రామాల కు కోటి రూపాయలు హైమస్ట్ లైట్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, సీసీ రోడ్లు, కంపోండ్ వాల్ కోసం మంజూరు కావడం జరిగిందనిమండల వర్కింగ్ ప్రెసిడెంట్ కోరుప్రోలు రాణా ప్రతాప్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కంబాలపల్లి విష్ణు వర్ధన్ రెడ్డి అన్నారు. సరస్వతి గూడ,లేమూరు గ్రామాల అభివృద్ధి కోసం కేఎల్ఆర్ కోటి రూపాయలు నిధులు మంజూరు చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ కె ఎల్ ఆర్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కేఎల్ఆర్ సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసుకుంటామని కంబాలపల్లి విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పని చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ యూత్ అధ్యక్షులు డిల్లి శ్రీధర్ ముదిరాజ్, వార్డ్ మెంబర్ బుసరామోని మల్లేష్, బుసరామోని కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రం నిధులతో అభివృద్ధి... రాష్ట్రం గొప్పలు!




**- చేవెళ్ల మున్సిపాలిటీలో బీజేపీ జెండా ఖాయం**

**- చేవెళ్ల ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డి**

**చేవెళ్ల, జనవరి 29(ప్రజా జ్యోతి):** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి శుక్రవారం చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో మీడియాతో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులను రాష్ట్ర ప్రభుత్వం తమ విజయాలుగా ప్రచారం చేసుకుంటోందని ఆయన తీవ్రంగా విమర్శించారు. కేంద్రం ఇచ్చిన నిధులే ఇందుకు ప్రత్యక్ష సాక్ష్యమని స్పష్టం చేశారు. బీజేపీ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల వాస్తవాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. దేవాలయ భూములను ప్రభుత్వం బడా కంపెనీలకు విక్రయించి అభివృద్ధి పేరిట వినియోగిస్తోందని ఆరోపించారు. అదే సమయంలో చర్చ్, మిషనరీ, వక్ఫ్ భూముల జోలికి ఎందుకు వెళ్లడం లేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గుడి భూముల విక్రయంతో వచ్చిన నిధులను ఇతర మత సంస్థలకు వినియోగించడం వల్ల దేవాలయ ఆస్తులకు రక్షణ లేకుండా పోయిందన్నారు. బీజేపీకి ప్రజల్లో విశేషమైన ఆదరణ ఉందని, రానున్న మున్సిపల్ ఎన్నికల్లో చేవెళ్ల మున్సిపాలిటీలో బీజేపీ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కే. ఎస్. రత్నం, మాజీ ఎంపీపీ విజయలక్ష్మి రమణారెడ్డి, భాజపా చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షుడు అతెల్లి అనంత్ రెడ్డి, యువ నాయకుడు డా. మల్గారి వైభవ్ రెడ్డి, ఆంజనేయులు గౌడ్,కుంచం శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, మాణిక్యరెడ్డి, శర్వలింగం, కేశపల్లి వెంకట్ రామ్ రెడ్డి, కృష్ణ గౌడ్, అశోక్ పత్తి సత్యనారాయణ జయశంకర్ గౌడ్ గాజుల గూడెం శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్ కరుణాకర్ రెడ్డి పల్గుట్ట బాలు, గణేష్ చందు శ్రీకాంత్ రెడ్డి పాగా వెంకటేష్ రవీందర్, త్రినేత్ర, రామకృష్ణ పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మతిస్థిమితం లేని వ్యక్తి అదృశ్యం



**అబ్దుల్లాపూర్ మెట్టు జనవరి 30 (ప్రజాజ్యోతి)** మతిస్థిమితం కోల్పోయిన ఓ వ్యక్తి ఇంటి నుండి బయటకు వెళ్లి తిరిగి రాని సంఘటన హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పి. నాగరాజ్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం మునగనూరు గ్రామం వడ్డెర బస్తికి చెందిన చిర్రగోని మదారు(69) మతిస్థిమితం కోల్పోవడమే కాకుండా, అంగవైకల్యంతో బాధపడుతున్నాడు. మాట కూడా సరిగా మాటాడలేని స్థితిలో ఉన్నాడు. ఈ క్రమంలో ఈ నెల 4న రాత్రి సమయంలో ఇంటి నుండి బయటకు వెళ్లి తిరిగి రాలేదు, కుటుంబ సభ్యులు పరిసర ప్రాంతాల్లో ఇరుగుపొరుగు ఇళ్లల్లో ఆరా తీసిన ఫలితం లేకపోవడంతో శుక్రవారం హయత్ నగర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగింది. పై ఫోటోలోని వ్యక్తి ఆచూకీ తెలిస్తే 8125163909 బంధువుల ఫోన్ నెంబర్,లేదా హయత్ నగర్ పోలీసులకు సమాచారం అందించాలని ఇన్స్పెక్టర్ పి. నాగరాజు గౌడ్ తెలిపారు.

## జాతిపిత మహాత్మా గాంధీ 78వ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న

**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్**



**మహేశ్వరం, జనవరి 31, (ప్రజా జ్యోతి)** మహేశ్వరం నియోజకవర్గం కేంద్రంలో కాకి ఈశ్వర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీ 78వ వర్ధంతి కార్యక్రమము ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మొహమ్మద్ అబ్దుల్ జావిద్. అల్లే బిక్షపతి. మహేశ్వరం గ్రామ ఇందిరమ్మ కమిటీ సభ్యులు స్వర్ణగంటి సుభాష్. ఎన్ డి తండా ఇందిరమ్మ కమిటీ సభ్యులు వి నాగేందర్ నాయక్, కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ మహేశ్వరం నియోజకవర్గం అధ్యక్షులు గద గూటి హరికృష్ణ ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ డిపార్ట్మెంట్ మహేశ్వరం మండల్ చైర్మన్ మహ్మద్ ఇర్షాద్, మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు షేక్ హాజీ బాబా,మహేశ్వరం మండల యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ నడికుడ రాకేష్ ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోల్కొండ సాంబయ్య, మోతే యాదయ్య, గగనం అంజయ్య. గడ్డం నారాయణరెడ్డి. యువ నాయకుడు పినముని శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ వసతి గృహాల విద్యార్థులకు ప్రేరణ తరగతులు



**వికారాబాద్ ప్రతినిధి, జనవరి 30(ప్రజా జ్యోతి):** వికారాబాద్ జిల్లా బీసీ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని అన్ని బీసీ వసతి గృహాల విద్యార్థులకు ప్రేరణ శిక్షణ తరగతులు శుక్రవారం డా. బీఆర్ అంబేద్కర్ భవనం, వికారాబాద్‌లో నిర్వహించినట్లు డిబిసిడిఓ వై. మాధవరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని వివిధ బీసీ వసతి గృహాల నుంచి మొత్తం 280 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఉదయం సెషన్‌లో గణితం, ఇంగ్లీష్, సైన్స్, హిందీ అంశాల్లో ఎక్కువ మార్కులు సాధించే విధానాలపై నిపుణులు వివరించారు. భోజన విరామం అనంతరం సేవక్ కుమార్ పరీక్షల ఒత్తిడి లేకుండా సిద్ధమయ్యే పద్ధతులు, ఉత్తమ ఫలితాలు సాధించే మార్గాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డిబిసిడిఓ వై. మాధవరెడ్డి మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని బీసీ వసతి గృహాల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించి వికారాబాద్ జిల్లాను రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలపడానికి విద్యార్థులందరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిబిసిడిఓ, ఏబిసిడిఓలు సంబంధిత వసతి గృహాల సంక్షేమాధికారులు పాల్గొన్నారు.

# కరన్ కోట్ రోడ్డు నిర్మాణం పూర్తి

## -హర్షం వ్యక్తం చేసిన ప్రయాణికులు, కాంగ్రెస్ నాయకులు





**తాండూరు జనవరి 30 (ప్రజా జ్యోతి)** తాండూరు మండలం గౌతాపూర్ క్రాస్ రోడ్డు నుండి కరణ్‌కోట్ వరకు బిటి రోడ్డు నిర్మాణం పనులు పూర్తి చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు భరత్ అనిల్ మాట్లాడుతూ తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట ఇస్తే మాట తప్పని వ్యక్తి అనే దానికి ఇదే నిదర్శనం అన్నారు. సిమెంట్ కర్మగారాలతో పాటు నా పరాతి పరిశ్రమలు, గనులకు వెళ్ళే వాహనాలతో పాటు పలు గ్రామాలకు వెళ్లే ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బంది కలగకూడదనే ఉద్దేశంతో తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఈ రహదారి నిర్మాణం కోసం ప్రత్యేక చర్యలు తీసుకున్నారని చెప్పారు. గతంలో ప్రజలకు ఇచ్చిన మాటను అక్షరాలా నిజం చేశారని దీమా వ్యక్తం చేశారు. గోపన్‌పల్లి నుండి బెల్కటూర్ వరకు రోడ్డు అధ్వానంగా ఉండేదని అలాంటి రోడ్డు బీటీ రోడ్డుగా మార్చడంతో రాకపోకలకు ఎలాంటి అంతరాయం లేకుండా సాఫీగా సాగే స్థితికి చేరిందని చెప్పారు. ఈ రోడ్డు మార్గంలో కరణ్‌కోట్, ఓగిపూర్, బెల్కటూర్, చంద్రవంచ, చిట్టిగానపూర్ గ్రామాల ప్రజలతో పాటు కర్ణాటక రాష్ట్రానికి కూడా ఈ రహదారి ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు. ఆయా గ్రామాల ప్రజలతోపాటు కాంగ్రెస్ తరపున తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# సీఎం కప్పుతో గ్రామీణ క్రీడలకు కొత్త ఊపు

## ఎంపీడీవో తహసిల్దార్ సర్పంచ్ ప్రారంభం




**బషీరాబాద్ జనవరి 30 ప్రజా జ్యోతి** గ్రామీణ యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సీఎం కప్పు క్రీడా పోటీలను బషీరాబాద్ జడ్పిహెచ్ఎస్ పాఠశాల నందు శుక్రవారం రోజు ఎంపీడీవో సంపత్ కుమార్, తహసిల్దార్ సాహిద బేగం బషీరాబాద్ సర్పంచ్ ఎస్ వెంకటేష్ మహారాజ్ ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంలో వారు మాట్లాడుతూ క్రీడాలు శరీరక ఆరోగ్యంతో పాటు మానసిక దృఢత్వాన్ని పెంపొందిస్తాయని తెలిపారు గ్రామీణ ప్రాంతాల్లో దాగివున్న క్రీడా ప్రతిభను వెలికి తీసేందుకు సీఎం కప్పు ఎంతవరకు దోహదపడుతుందని పేర్కొన్నారు యువత ఈ అవకాశాన్ని సద్వినియం చేసుకోవాలని పిలుపునిచ్చారు. సీఎం కప్పు క్రీడా పోటీలకు వచ్చిన విద్యార్థులకు బషీరాబాద్ సర్పంచ్ వెంకటేష్ మహారాజ్ మధ్యాహ్న భోజనాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎం రోహిత్ మహారాజ్, ఉపసర్పంచ్ రాజక్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పిడి, పీఈటీలు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సొంతగూటికి చేరుకున్న మాజీ కో-అప్షన్ సభ్యుడు ముజ్జామిల్



**పరిగి, జనవరి 30 (ప్రజాజ్యోతి):** మాజీ కో-అప్షన్ సభ్యుడు ముజ్జామిల్ బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా శుక్రవారం మాజీ శాసనసభ్యులు కొప్పుల మహేష్ రెడ్డి నివాసంలో ఆయన అధికారికంగా కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కొప్పుల మహేష్ రెడ్డి ముజ్జామిల్‌కు పార్టీ కండువా కప్పి స్వాగతం పలికారు. తెలంగాణ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు పరిచే లక్ష్యంగా బీఆర్ఎస్ పార్టీ పని చేస్తోందని, ఆ విధానాలకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు ముజ్జామిల్ ఈ సందర్భంగా తెలిపారు. ముజ్జామిల్ చేరికతో స్థానికంగా బీఆర్ఎస్ పార్టీ మరింత బలపడుతుందని నాయకులు విశ్వాసం వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో పార్టీ బలోపేతానికి, ప్రజాసేవకు కృషి చేస్తామని ఆయన ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు ఆంజనేయులు, మాజీ జడ్పీటీసీ నాగిరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్, మాజీ ఏయంసి చైర్మన్ సురేందర్, సీనియర్ నాయకులు మీర్ మహేమూద్ అలీ, సాదక్, మౌలానా, మీర్ తాహేర్ అలీ, పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వరల్డ్ టీన్ పార్లమెంట్ 2026లో ఐదోసారి విజయం

## - వరుసగా ఐదోసారి విజయం సాధించి ఎంఎస్ క్రియేటివ్ స్కూల్

**సోమాజిగూడ, జనవరి30(ప్రజాజ్యోతి)** : ఎంఎస్ క్రియేటివ్ స్కూల్‌కు చెందిన ఏడుగురు విద్యార్థినులు ప్రతిష్టాత్మకమైన వరల్డ్ టీన్ పార్లమెంట్ 5వ సెషన్‌కు ఎంపికయ్యారని ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ విద్యాసంస్థకు చెందిన విద్యార్థులు వరుసగా ఐదో సంవత్సరం కూడా ఈ పేరున్న ప్రపంచ వేదికకు ఎంపిక కావడం విశేషం. వరల్డ్ టీన్ పార్లమెంట్ అనేది ప్రపంచవ్యాప్తంగా ఎంపిక చేసిన యువ భాగస్వాములను ఒకచోట చేర్చే ప్రపంచంలోనే మొట్టమొదటి విద్యార్థి ఆధారిత అంతర్జాతీయ సంస్థ అని అన్నారు. మదిహా ఫాతిమా (9వ తరగతి), షిఫా నాజ్ (10వ తరగతి), సయ్యదా మరియం సుల్తానా (9వ తరగతి), సయ్యదా జైనబ్ కలీమ్ (9వ తరగతి), ఆయేషా ఫాతిమా (8వ తరగతి), సయ్యదా నబీలా రాహత్ (8వ తరగతి), లోధి ఆయేషా ఖాన్ (8వ తరగతి) విద్యార్థినులు 5వ వరల్డ్ టీన్ పార్లమెంట్‌కు ఎంపికైన వారిలో ఉన్నారని అన్నారు. డైరెక్టర్ డాక్టర్ మొజామ్ హుస్సేన్ మాట్లాడుతూ, ఈ ఏడాది 5వ వరల్డ్ టీన్ పార్లమెంట్ ఎంపిక ప్రక్రియలో 50 దేశాల నుండి దాదాపు 5 లక్షల మంది విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు. తొలి రౌండ్‌లో ఎంఎస్ ఎడ్యుకేషన్ అకాడమీ నుండి



30 మంది విద్యార్థులు షార్ట్‌లిస్ట్ అయ్యారని, వారిలో ఏడుగురు అమ్మాయిలు గ్లోబల్ ఓటింగ్, కఠినమైన మెరిట్ ఆధారిత మూల్యాంకనం ద్వారా తుది స్థానాలను దక్కించుకున్నారని అన్నారు. ఈ ప్రపంచ వేదికను సానుకూల ప్రయోజనాల కోసం ఉపయోగించుకోవాలని వారిని ప్రోత్సహించారు.

# యెన్కెపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2008 బ్యాచ్ విద్యార్థుల ఆత్మీయ సమావేశం



**మొయినాబాద్ జనవరి 30** యెన్కెపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2008 బ్యాచ్‌కు చెందిన విద్యార్థుల ఆత్మీయ సమావేశం అజిత్ నగర్‌లోని ఫామ్ హౌస్‌లో ఘనంగా జరిగింది. ఈ బ్యాచ్‌కు ప్రత్యేకత ఏమిటంటే, యెన్కెపల్లి పాఠశాలలో మొట్టమొదటిగా 10వ తరగతి పూర్తి చేసిన విద్యార్థుల బ్యాచ్ ఇదే కావడం విశేషం. ఎన్నో సంవత్సరాల విరామం తరువాత మళ్లీ ఒకే చోట కలుసుకున్న విద్యార్థులు పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనందంగా సమయం గడిపారు. ఈ సమావేశంలో పాఠశాల రోజుల స్నేహాలు, ఉపాధ్యాయుల జ్ఞాపకాలు, బాల్యకాల అనుభవాలు ప్రధాన చర్చాంశాలుగా నిలిచాయి. చదువు పూర్తయిన తరువాత ప్రతి ఒక్కరూ వేర్వేరు వృత్తులు, కుటుంబ బాధ్యతలతో బిజీగా ఉన్నప్పటికీ, స్నేహబంధం మాత్రం ఇప్పటికీ అలాగే కొనసాగుతుందనే భావన ఈ సమావేశంలో స్పష్టంగా కనిపించింది. ఈ సందర్భంగా తనతో పాటు చదువుకున్న సరిత పెళ్లిరోజు కావడంతో, సమావేశానికి హాజరైన మిత్రులు ఆమెకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. కేక్ కట్ చేసి ఒకరికి ఒకరు తినిపిస్తూ ఆత్మీయంగా వేడుక జరుపుకున్నారు. ఈ ఘట్టం సమావేశానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచి, స్నేహానుబంధాన్ని మరింత బలపరిచింది. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ, "మనతో పాటు చదువుకున్న వాళ్లు ఎక్కడైనా ఎదురెదురు కలిసినప్పుడు మాట్లాడుకోవడం వల్ల కలిగే ఆనందం మాటల్లో చెప్పలేనిది. చాలా రోజుల తరువాత మనతో చదువుకున్న వాళ్లు గుర్తుపట్టి మాట్లాడితే వచ్చే సంతోషం వేరే లాగా ఉంటుంది. ఇలాంటి సమావేశాలు స్నేహాన్ని మరింత బలపరుస్తాయి" అని అన్నారు. ఆయన మాటలు అందరి మనసులను హత్తుకున్నాయి. ఈ సమావేశంలో శ్రీనివాస్, ప్రవీణ్ కుమార్, విజయ్, శ్రీకాంత్, కుమ్మరి ప్రవీణ్, మహేష్, నరేష్, మల్లేష్ గౌడ్, రమేష్ యాదవ్‌తో పాటు మొయినాబాద్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హరేందర్ కావ్య గౌడ్ పాల్గొన్నారు. అలాగే మాధవి, మాధురి, రజిత, వినోద, మంజుల, కల్పన, పార్వతి, దివ్య శ్రీ, సరిత, మౌనిక, శివ లీల తదితరులు హాజరై సమావేశాన్ని మరింత ఉత్సాహంగా మార్చారు. భవిష్యత్తులోనూ ఇలాంటి సమావేశాలు కొనసాగించాలని, అవసరమైతే సమాజ సేవా కార్యక్రమాలు కూడా చేపట్టాలని పలువురు అభిప్రాయపడ్డారు. స్నేహం, అనుబంధం, మధుర జ్ఞాపకాలతో నిండిన ఈ సమావేశం అందరి హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయింది.



# నీటి వనరుల పై అవగాహన సదస్సు

## వేసవికాలంలో నీటి సంరక్షణ చాలా కీలకం ఎంపీడీవో సంపత్ కుమార్



**బషీరాబాద్ జనవరి 30 ప్రజా జ్యోతి** వేసవికాలంలో నీటి సంరక్షణ చాలా కీలకం అనిఎంపీడీవో సంపత్ కుమార్ అన్నారు బషీరాబాద్ మండల కేంద్రంలో రైతు వేదిక నందు శుక్రవారం రోజు నీటి వనరులపై అవగాహన సదస్సులో ఏఈ మిషన్ భగీరథ, ఆర్ ఆర్డబ్ల్యూఎస్, ఏఈపిఆర్, ఎంపీఓ ,ఎనర్జీ ఎస్ గ్రామ కార్యదర్శిలు వివిధ గ్రామ సర్పంచులు ఉప సర్పంచ్లు ఈ సమావేశంలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంలో ఎంపీడీవో సంపత్ కుమార్ మాట్లాడుతూ వచ్చే వేసవికాలంలో నీటి సంరక్షణ చాలా కీలకమని ఎండ తీవ్రత పెరిగేకొద్దీ నీటి కొరత కూడా పెరుగుతుందని అందుకే గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు ఉప సర్పంచ్లు బాధ్యత తీసుకొని నీటి సమస్య రాకుండా చూడాలని అన్నారు. ఈ సందర్భంలో ఏఈ ఆర్డబ్ల్యూఎస్, మిషన్ భగీరథ పలువురు అధికారులు మాట్లాడుతూ మిషన్ భగీరథ వచ్చే నీటిని వృధా పోకుండా వాటికి టాపింగులు పెట్టుకోవాలి నీటిని వృధా వృధా చేయరాదు, బ్లీచింగ్ పౌడర్ వాడుకోవాలి ఎక్కడ లీకేజీలు ఉన్న వాటిని వెంటనే సరి చేసుకోవాలని సూచించారు. నెలలో మూడుసార్లు ట్యాంకులను శుభ్రం చేసుకోవాలని తెలిపారు. వివిధ గ్రామాల సర్పంచులు మాట్లాడుతూ కొన్ని గ్రామాలలో సిసి రోడ్ల కింద మిషన్ భగీరథ పైప్ లైన్లు ఉన్నాయి వాటి ద్వారా ఇబ్బందిగా ఏర్పడిందని అధికారులకు సూచించారు. కొన్ని గ్రామాలలో విద్యుత్ సమస్య ఉందని తెలిపారు. కొన్ని గ్రామాలకు నూతన పైపులైన్లు మంజూరు చేయాలని సర్పంచులు కోరారు ఈ కార్యక్రమంలో ఏయిపిఆర్ ఓ యశ్వంత్, ఏ ఈ ఆర్డబ్ల్యూఎస్ వెంకటేష్, ఎంపీ ఓ అంకిత్ , ఎనర్జీ ఎస్ శారద నరసింహారెడ్డి,బషీరాబాద్ సర్పంచ్ ఎస్ వెంకటేష్ మహారాజ్. సూపర్డెంట్ విజయ్ కుమారి, సీనియర్ అసిస్టెంట్ షేర్ఖాన్, సెక్రెటరీ జయకర్ ,వివిధ గ్రామాల సర్పంచులు ఉపసర్పంచ్లు పంచాయతీ కార్యదర్శిలు, ఎంపీడీవో సిబ్బంది వెంకటయ్య, గజేందర్, కంప్యూటర్ ఆపరేటర్ శ్రీను భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.



# వేసవి కాలంలో గ్రామాలలో నీటి ఎద్దడిలేకుండా చర్యలు తీసుకోవాలి

**- మిషన్ భాగిరథ అధికారులు పంచాయతి కార్యదర్శుల సమావేశంలో ఎంపీడీఓ నర్సిములు.**

**- ఫిబ్రవరి 1 నుండి 20 వరకు.స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం.**

**- వేసవికాలం నీటి ఎద్దడిపై స్పెషల్ డ్రైవ్ మిషన్ భగీరథ అధికారులు పంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం.**

**- మిషన్ భగీరథ ద్వారా ప్రతిరోజు నీటి సరఫరా జరగాలి.**



**ధారూర్ జనవరి 30(ప్రజా జ్యోతి)** రానున్న ఎండాకాలం దృష్ట్యా గ్రామాల్లో ప్రజలకు ఏలాంటి త్రాగునీటి సమస్య త లేతకుండా మిషన్ భాగిరథ అధికారులు ఆయా గ్రామాల పంచాయతి కార్యదర్శులు ముందస్తు ప్రణాళికలు చేసుకొని త్రాగునీటి ఎద్దడి లేకుండా చూడాలని ధారూర్ మండల అభివృద్ధి అధికారి నర్సింలు కోరారు.వికారాబాద్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వేసవి కాలంలో భాగంగా గ్రామాలలో నీటి ఎద్దడి తలేతకుండా ఫిబ్రవరి 01నుండి20వ తేదీ వరకు సుమారు 20 రోజుల పాటు నిర్వహించనున్న స్పెషల్ డ్రైవ్ పై ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా మండల అభివృద్ధి అధికారి నర్సింలు మాట్లాడుతూ...వేసవి కాలంలో గ్రామాల్లో నీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తుగా ప్రణాళికలు చేసుకొని ప్రజలకు త్రాగు నీటి సరఫరాను చేయాలన్నారు. స్పెషల్ డ్రైవ్ లో భాగంగా వేసవికాలంలో గ్రామాల్లో త్రాగునీటి సరఫరా పరంగా ఉన్న ఇబ్బందులను,సమస్యలను గుర్తించి ప్రభుత్వానికి నివేదికను పంపి ముందస్తుగా గ్రామాల్లో త్రాగునీటి సమస్యలు తలెత్త కుండా చూడాలని అన్నారు. 20 రోజులపాటు గ్రామాల్లో ప్రజలకు ఏలాంటి త్రాగునీటి సమస్య లేకుండా చూడాలన్నారు.అదే విధంగా ఆయా గ్రామ పంచాయతీలకు మొదటి విడత డబ్బులు త్వరలో వస్తాయని అన్నారు.గ్రామాల్లో ఒక నెలలో నీటి ట్యాంకులను 1,11,21.తేదీలలో శుభ్రం చేయించాలని, పారిశుద్ధ్యం.అంతర్గత రోడ్ల శుభ్రతపై,ప్రజలకు కనీస సౌకర్యాలు అందించడంలో చొరవ చూపాలన్నారు.ఈ కార్యక్రమంలో వికారాబాద్ మిషన్ భాగిరథ డిఈ రత్న ప్రసాద్.మండల పంచాయతి అధికారి షఫీ ఉల్లా ఖాన్.పంచాయతి కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# నాగారం గ్రామంలో బోర్లు.బావిలా వివరాలు సేకరిస్తున్న గ్రామ పాలన అధికారి నరేష్

**- ఎంఐ సెన్సస్ సర్వే యప్ లో వివరాల నమోదు**



**ధారూర్ జనవరి 30(ప్రజా జ్యోతి)** పంట పొలాల్లో ఉన్న బోర్లు బావిలు ఎంతమంది రైతుల వద్ద ఉన్నాయి ఎన్ని ఫీట్ల లోతులో ఉన్నాయి. పనిచేస్తున్నాయా పని చేయడం లేదా యజమాని వివరాలు సర్వే నంబర్ రైతుకు ఎన్ని ఎకరాల పొలం కలదు ఎస్సీ,ఎస్టీ బీసీ అదర్స్.మేల్.ఫిమేల్.ఏ సంవత్సరంలో బోరు వేశారు.అనే వివరాలను నాగారం గ్రామ పాలన అధికారి నరేష్ శుక్రవారం వివరాలు సేకరించారు.చుట్టూ కొలతలు.ఒక్కబోరుకు మరొక్కబోరుకు మధ్య దూరం ఎంత.బోరు వేయడానికి ఖర్చు ఎంత మోటర్ వెయ్యడానికి ఖర్చు ఎంత రిపేర్లు ఖర్చు.బోరు వేయడానికి డబ్బులు ఎక్కడి నుంచి వచ్చాయి.బ్యాంకు లోన ప్రభుత్వం ద్వారానా సొంత డబ్బుల.వడ్డీ తీసుకొచ్చి బోరు వేశారా.అనే వివరాలు తెలుసుకున్నారు. ప్రస్తుతం అవి పని చేస్తున్నాయా పని చేయడం లేదా పనిచేయనిచో దానికి గల కారణాలు కరెంటు కొరత.మోటర్ పని చేయకపోవడం. బోరు నీరు తక్కువగా ఉండటం.డబ్బులు లేకపోవడం.సరిగ్గా దృష్టి సారించకపోవడం.ఇంకేమైనా కారణాలు ఉన్నాయా పూర్తిగా పనిచేయనిచో దానికి గల కారణాలు ఉప్పునీరు.నీళ్లు ఎండిపోవడం.రిపేర్ల ప్రభావం.చెరువు నీరు అందకపోవడం.పారిశ్రామిక వ్యర్థాలు. పెద్ద ప్రాజెక్టులు ఇతర వివరాలు.పొలాలకు నీరు ఎలా పారుతుంది.పారతో లైన్ వేయడం.ఇష్టం వచ్చినట్లు పారడం అండర్ గ్రౌండ్ పైపులైన్.సర్ఫేస్ పైప్. స్పింకర్.డ్రిప్స్ తదితర వివరాలు.పంపు పేరు. ఎలక్ట్రిక్.హార్స్ పవర్.ఎన్ని రోజులు వాడుతున్నారు.ఖరీఫ్ 90 రోజులు.రబ్బి 110 రోజులు తదితర వివరాలు.పెద్ద ప్రాజెక్టులు ఉన్నాయా భూగర్భ జలాల కోసం మాత్రమే వాడుతున్నారా.ఎన్ని ఎకరాల సాగు నీరు కోసం బోరు వేసినారు.గత ఐదు సంవత్సరాల నుంచి ఎన్ని ఎకరాల పొలానికి నీళ్లు పారుతుంది.2023-2024. సంవత్సరంలో ఎన్ని ఎకరాలకు నీళ్లు పారింది త్రాగడానికి మాత్రమే వాడుతున్నారా లేక పొలానికి మాత్రమే వాడుతున్నారా ఇంతకుముందు జరిగిన సర్వేలో దీనిని సర్వే చేశారా చేయలేదా ఒక్కొక్క రైతు నుండి ఒకటి నుండి ముపై నాలుగు కాలంలా వివరాలు తెలుసుకొని ఎంఐ సెన్సస్ యాప్ లో వివరాలను గ్రామ పాలన అధికారి నమోదు చేస్తున్నారు.

# నామినేషన్ దాఖలు

**- అజీజ్‌నగర్ బీజేపీ 6వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి అంతంగారి నర్సింగ్ రావు**

**మొయినాబాద్ జనవరి 30(ప్రజా జ్యోతి)** మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని అజీజ్ నగర్ 6వ వార్డు బీజేపీ కౌన్సిలర్ అభ్యర్థిగా అంతంగారి నర్సింగ్ రావు శుక్రవారం అధికారికంగా నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా అజీజ్ నగర్‌లో రాజకీయ వాతావరణం ఉత్సాహంగా మారింది. పెద్ద సంఖ్యలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు నామినేషన్ కార్యక్రమానికి హాజరై అభ్యర్థికి మద్దతు తెలిపారు. నామినేషన్ దాఖలుకు ముందు నర్సింగ్ రావు గ్రామంలోని ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పార్టీ జెండాలతో, నినాదాలతో ర్యాలీగా నామినేషన్ కేంద్రానికి చేరుకున్నారు. బీజేపీ శ్రేణులు క్రమశిక్షణతో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా అంతంగారి నర్సింగ్ రావు మాట్లాడుతూ, అజీజ్ నగర్ గ్రామ అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. "ప్రజలు నన్ను ఓటేసి గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తాను" అని ఆయన తెలిపారు. వార్డులోని మౌలిక సదుపాయాల మెరుగుదల, రహదారుల అభివృద్ధి, డ్రైనేజీ సమస్యల పరిష్కారం, తాగునీటి సరఫరా, పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తానని హామీ ఇచ్చారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం, మహిళల సంక్షేమం, వృద్ధుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన చెప్పారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికి అందేలా పనిచేస్తానని, పాలనలో పారదర్శకతకు ప్రాధాన్యం ఇస్తానని వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ మండల, జిల్లా నాయకులు ప్రసంగిస్తూ, అంతంగారి నర్సింగ్ రావు సేవాభావం కలిగిన నాయకుడని పేర్కొన్నారు. ఆయన గెలుపుతో 6వ వార్డు మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. నామినేషన్ కార్యక్రమం ఉత్సాహంగా సాగగా, గ్రామ ప్రజల్లో ఆసక్తి పెరిగినట్లు కనిపించింది.



# సీయం సభ ఏర్పాట్ల కోసం స్థల పరిశీలన చేసిన ఎమ్మెల్యే టీఆర్ఆర్



**పరిగి, జనవరి 30 (ప్రజాజ్యోతి):** మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఫిబ్రవరి 7వ తేదీన నిర్వహించనున్న మహాసభకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరుకానున్న సందర్భంగా, సభ ఏర్పాట్లపై ముందస్తు సమీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి, డీఎస్పీ శ్రీనివాస్, సీఐ శ్రీనివాస్, ఎస్ఐ మోహన్ కృష్ణ అలాగే విద్యుత్ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పరిగి మండలం రూఫ్ ఖాన్ పేట్ అలాగే నారాయణపూర్ పరిధిలో సభ స్థలాన్ని పరిశీలించారు.సభకు భారీగా ప్రజలు తరలివచ్చే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకుని,జన సమీకరణ, వాహన పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణ, భద్రత తదితర అంశాలపై అధికారులు, నాయకులతో చర్చించారు. ఈ కార్యక్రమానికి చేవెళ్ల పార్లమెంట్ పరిధిలోని అన్ని నియోజకవర్గాల నాయకులు పాల్గొననున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాకతో చేవెళ్ల పార్లమెంట్ పరిధిలోని అన్ని మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ పార్టీ విజయపథంలో దూసుకెళ్తుందని ఎమ్మెల్యే డా. టి.రామ్మోహన్ రెడ్డి విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రజల మద్దతుతో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించడం ఖాయమని తెలిపారు.

# పరిగి మున్సిపాలిటీలో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తాం -- ఎమ్మెల్యే టీఆర్ఆర్




**పరిగి, జనవరి 30 (ప్రజాజ్యోతి):** పరిగి మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల నామినేషన్ కార్యక్రమం భారీ ఎత్తున నిర్వహించారు. పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి భారీ ర్యాలీగా వెళ్లి 13 వ వార్డు అభ్యర్థి సయ్యద్ సర్వర్ తో కలిసి నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... పరిగి మున్సిపాలిటీలో కాంగ్రెస్ అభ్యర్థుల ఘన విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.పరిగి మున్సిపాలిటీలోని 18కి 18 స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లను కోరారు.అభివృద్ధి కార్యక్రమాలే కాంగ్రెస్ పార్టీ గెలుపుకు బలమైన పునాదులని ఆయన తెలిపారు.

# ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ కోసం భూ పరిశీలన




**యాచారం, జనవరి 30 (ప్రజాజ్యోతి):** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఫ్యూచర్ సిటీ కోసం కొత్తగా ఏర్పాటు చేసిన పోలీస్ కమిషనరేట్ లో కమిషనరేట్ కార్యాలయాన్ని నిర్మించేందుకు కసరత్తు చేస్తుంది. ఇందుకు కావలసిన స్థలాన్ని ఫ్యూచర్ సిటీ కమిషనర్ సుధీర్ బాబు పరిశీలించారు. మీర్ఖాన్ పేట్ లోని సర్వేనెంబర్ 112లో కేటాయించిన 24 ఎకరాల భూమిని శుక్రవారం పోలీసు అధికారులతో సుధీర్ బాబు పరిశీలించారు. కమిషనరేట్ కార్యాలయ భవనానికి భూమిని పరిశీలించి అనంతరం త్వరలోనే భవన నిర్మాణ పనులు జరిగేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. కమిషనరేట్ నిర్మాణంతో పాటు ఇందుకు కావలసిన రోడ్ల విస్తీర్ణం ఇతర పలు అంశాలను మహేశ్వరం డిసిపి నారాయణరెడ్డి కమిషనర్ కు వివరించారు. కార్యక్రమంలో డిసిపి నారాయణరెడ్డి, ఏసీపి కేపీవి రాజు, సిఐ సత్యనారాయణ ఇతర పోలీసులు ఉన్నారు.

## విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్న డిప్యూటీ సీఎం భట్టి, మంత్రి పొన్నం ప్రభాకర్

### మొగిలిగిద్ద కస్తూరిబా పాఠశాలను పరిశీలించిన డిప్యూటీ సీఎం భట్టి, మంత్రి

### విద్యార్థినీలతో కలిసి భోజనం, వసతి సౌకర్యాలపై ఆరా





**మహేశ్వరం, జనవరి 30,(ప్రజా జ్యోతి)** రంగారెడ్డి జిల్లా మొగిలిగిద్ద ప్రభుత్వ పాఠశాల 150 వసంతాల కార్యక్రమానికి హాజరైన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్ అకస్మాత్తుగా స్థానికంగా ఉన్న కస్తూరిబా గాంధీ బాలికల వసతిగృహాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో, వసతి గృహంలో ఉన్న సౌకర్యాల గురించి విద్యార్థినీలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినీలతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క విద్యార్థినీలతో మాట్లాడుతూ ఏ క్లాస్ చదువుతున్నారు, పాఠశాల ఎలా ఉంది, భోజన వసతులు ఎలా ఉన్నాయి, ఈ లక్ష్యంతో ప్రస్తుతం పాఠశాలలో చదువుకుంటున్నారు, పెద్దయ్యాక ఏం చేయాలనుకుంటున్నారు, ఆ కోరికను సాధించేందుకు ఎలాంటి ప్రణాళికలు మీ వద్ద ఉన్నాయి అంటూ డిప్యూటీ సీఎం విద్యార్థినిలను అడిగి తెలుసుకున్నారు. వసతి గృహంలో బోధన, బోధ నేతర అంశాలపై నిర్వాహకులను ప్రశ్నించి పలు విషయాలు ఆరా తీశారు.

## నామినేషన్ దాఖలు

### - ముర్తుజగూడ 12వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా అవురం విక్రమ్ రెడ్డి

### - ఓటేసి ఆదరించండి... అభివృద్ధి చేసి చూపిస్తా



**మొయినాబాద్ జనవరి 30 ( ప్రజా జ్యోతి)** మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ముర్తుజగూడ 12వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా అవురం విక్రమ్ రెడ్డి గురువారం అధికారికంగా నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ముర్తుజగూడ గ్రామంలో రాజకీయ వాతావరణం ఉత్సాహంగా మారింది. పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు నామినేషన్ కార్యక్రమానికి హాజరై అభ్యర్థికి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. నామినేషన్ దాఖలుకు ముందు గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనం తరం పార్టీ శ్రేణులు, అభిమానులతో కలిసి ర్యాలీగా నామినేషన్ కేంద్రానికి చేరుకున్నారు. జెండాలు, నినాదాలతో సాగిన ఈ ర్యాలీ గ్రామ ప్రజల్లో ఎన్నికల ఉత్సాహాన్ని పెంచింది. కార్యక్రమం ప్రశాంతంగా, క్రమశిక్షణతో కొనసాగింది. ఈ సందర్భంగా అవురం విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ, ముర్తుజగూడ 12వ వార్డు అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. “ప్రజలు నన్ను ఓటేసి ఆదరించి గెలిపిస్తే, వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తాను” అని ఆయన అన్నారు. రహదారుల అభివృద్ధి, డ్రైనేజీ సమస్యల పరిష్కారం, తాగునీటి సరఫరా, పారిశుద్ధ్య నిర్వహణకు ప్రాధాన్యం ఇస్తానని హామీ ఇచ్చారు. అలాగే యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం, మహిళల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు తీసుకోవడం, వృద్ధులు మరియు నిరుపేదల సమస్యలను నేరుగా తెలుసుకొని పరిష్కరించడం తన అజెండాలో భాగమని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికి అందేలా కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, గ్రామ పెద్దలు మాట్లాడుతూ అవురం విక్రమ్ రెడ్డి ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే నాయకుడని, గ్రామాభివృద్ధిపై స్పష్టమైన దృష్టి ఉన్న వ్యక్తి అని ప్రశంసించారు. నామినేషన్ కార్యక్రమంతో ముర్తుజగూడలో ఎన్నికల హడావిడి మరింత పెరిగింది.

# ముగిసిన నామినేషన్ల పర్వం

### - చివరి రోజు 71 నామినేషన్లు

### - కాంగ్రెస్ 27 బిజెపి 16 బిఆర్ఎస్ 25 టిఆర్పి 1 సిపిఐ 1 స్వతంతులు 1

### - నామినేషన్ కేంద్రాల పరిశీలనలో జిల్లా కలెక్టర్, డీసీపీ











**చేవెళ్ల, జనవరి 29 (ప్రజా జ్యోతి):** నామినేషన్ల ఆఖరి రోజు శుక్రవారం చేవెళ్లలో అభ్యర్థులు భారీగా నామినేషన్లు ఫోట పోటీగా వేశారు. చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలో మొత్తం 71 నామినేషన్లు దాఖలయ్యాయని తెలిపారు. ఇందులో కాంగ్రెస్ పార్టీ నుంచి 27, బీఆర్ఎస్ నుంచి 25, బీజేపీ నుంచి 16, పీఆర్పీ నుంచి 1, సీపీఐ నుంచి 1, ఇండిపెండెంట్ నుంచి 1 నామినేషన్లు వచ్చాయని చేవెళ్ల మున్సిపల్ కమిషనర్ వెంకటేశం తెలిపారు. మొదటి రోజు 10, రెండో రోజు 52, మూడో రోజు 71 నామినేషన్లు వచ్చినట్లు తెలిపారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో చేవెళ్ల, మొయినాబాద్ మున్సిపాలిటీల నామినేషన్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ సీ. నారాయణరెడ్డి, డీసీపీ యోగేష్ గౌతమ్, నోడల్ అధికారి బీ. రంగారావు పరిశీలించారు. చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని ఫరా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌ను కలెక్టర్ సందర్శించి భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. అంతకుముందు నామినేషన్ కేంద్రంలో అభ్యర్థుల నామినేషన్ స్వీకరణ, పరిశీలన విధానాలను పరిశీలించారు. కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ.. జిల్లాలోని ఆరు మున్సిపాలిటీలలో నామినేషన్ ప్రక్రియ సజావుగా ముగిసిందన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు అన్ని మున్సిపాలిటీలలో ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు పూర్తయ్యాయని తెలిపారు. స్క్రూటినీ ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు. ఈ నెల 11 న జరగనున్న మున్సిపల్ ఎన్నికలకు అవసరమైన సిబ్బందిని పూర్తిగా సమకూర్చుకున్నామని, ఫిబ్రవరి 3 న కౌంటింగ్ సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. జిల్లాలోని ఆరు మున్సిపాలిటీల పరిధిలో మొత్తం 126 వార్డులకు 274 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. వీటిలో 62 సున్నితమైన పోలింగ్ స్టేషన్లను గుర్తించినట్లు తెలిపారు. అయితే అవి సమస్యాత్మక గ్రామాలు కావని స్పష్టం చేశారు. డబ్బు, మద్యం పంపిణీపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి అభ్యర్థి ఎన్నికల ఖర్చు రూ. లక్షకు మించకూడదని, నిబంధనలు ఉల్లంఘిస్తే ఎన్నికల కోడ్ ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికల నిబంధనలకు లోబడి ప్రచారం నిర్వహించాలని రాజకీయ పార్టీలకు, అభ్యర్థులకు సూచించారు. ప్రజలందరూ సహకరించి ప్రశాంత వాతావరణంలో ఎన్నికలను విజయవంతం చేయాలని కోరారు. డీసీపీ యోగేష్ గౌతమ్ మాట్లాడుతూ.. చేవెళ్ల, శంకర్‌పల్లి, మొయినాబాద్ మున్సిపాలిటీల పరిధిలో ఎన్నికల కోడ్ ఉల్లంఘనకు సంబంధించి ఇప్పటివరకు మూడు కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ఎన్నికలు పూర్తయ్యే వరకు 144 సెక్షన్ అమల్లో ఉంటుందని ప్రజలు గుర్తించాలని కోరారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# పెద్ద మంగళారంలో నామినేషన్ దాఖలు

### - బీఆర్ఎస్ పార్టీ 17వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా పార్టీ పావని జగన్ మోహన్ రెడ్డి

**మొయినాబాద్ ;జనవరి 30 ( ప్రజా జ్యోతి)** మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలో పెద్ద మంగళారం బీఆర్ఎస్ పార్టీ తరఫున 17వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా పార్టీ పావని జగన్ మోహన్ రెడ్డి శుక్రవారం అధికారికంగా నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా పెద్ద మంగళారంలో రాజకీయ వాతావరణం ఉత్సాహంగా మారింది. పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు నామినేషన్ కార్యక్రమానికి హాజరై అభ్యర్థికి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. నామినేషన్ దాఖలుకు ముందు గ్రామంలోని దేవాలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీ జెండాలతో, నినాదాలతో ర్యాలీగా నామినేషన్ కేంద్రానికి చేరుకుని నామినేషన్ పత్రాలు సమర్పించారు. కార్యక్రమం క్రమశిక్షణతో ప్రశాంతంగా కొనసాగింది. ఈ సందర్భంగా



పార్టీ పావని జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ, పెద్ద మంగళారం 17వ వార్డు అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజలు తనను ఆశీర్వదించి గెలిపిస్తే రహదారుల అభివృద్ధి, డ్రైనేజీ సమస్యల పరిష్కారం, తాగునీటి సరఫరా, పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారిస్తానని హామీ ఇచ్చారు. అలాగే ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికి అందేలా కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొని అభ్యర్థికి మద్దతు తెలిపారు. నామినేషన్ కార్యక్రమంతో పెద్ద మంగళారంలో ఎన్నికల హడావిడి మరింత పెరిగినట్లు కనిపిస్తోంది.

## చన్వల్లిలో సీఎం క్రీడా పోటీల ప్రారంభం

### - ప్రారంభించిన ఎంపీడీవో హిమబిందు, ఎంఈఓ పురన్ దాస్, సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి

**చేవెళ్ల జనవరి 30(ప్రజా జ్యోతి):** గ్రామీణ యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం క్రీడా పోటీలను చేవెళ్ల మండలం చన్‌వెల్లి గ్రామంలో ఎంపీడీవో హిమబిందు, ఎంఈఓ పురన్ దాస్, గ్రామ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ.. క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణను అలవర్చుతాయని అన్నారు. ప్రతి యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, యువకులు, క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

